# ఫారము నెం 1

**[See rule 16(3)]**

# రాజమహేంద్రవరం పట్టణాభివృద్ధి సంస్థ (RUDA), రాజమహేంద్రవరం.

## (నిడదవోలు మున్సిపాలిటీ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను యొక్క ప్రకటన –

## అభ్యంతరాలు మరియు సూచనలు కోరడమైనది.)

**ఆర్. సి.నెం: 553/2025/RUDA** **తేది :08/07/2025**

ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ యాక్ట్ 2016 లోని సెక్షన్ 12, సబ్-సెక్షన్(1) మరియు ఆంధ్ర ప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రూల్సు-2018 లోని రూల్ 16, సబ్-రూలు (3) క్రింద జారీచేయబడిన నోటీసు.

1. రాజమహేంద్రవరం పట్టణాభివృద్ధి సంస్థ (రుడా) పరిధిలోని నిడదవోలు మున్సిపాలిటీ యొక్క డ్రాఫ్ట్ మస్టర్ ప్లాను ను నిడదవోలు మున్సిపాలిటీ వారు దిగువ కనిబర్చిన షెడ్యూలులోని విస్తీర్ణమునకు తయారు చేసి ఈ నోటీసు జతపరుస్తూ ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రూల్సు-2018 లోని రూలు 16, సబ్ రూల్-(3) క్రింద ప్రచురించడమైనది.

2. శ్రీయుత కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం మరియు రాజమహేంద్రవరం పట్టణాభివృద్ధి సంస్థ (RUDA) కార్యాలయములో మరియు నిడదవోలు మున్సిపాలిటీ కార్యాలయములో మరియు శ్రీయుత నిడదవోలు మండల తహసీల్దార్ కార్యాలయములలో ప్రచురించిన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను యొక్క ప్రతిపాదనలకు చెందిన మ్యాపును ఎటువంటి రుసుము చెల్లించకుండా సందర్శించవచ్చును. ఈ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లానును అన్ని పనిదినములలో కార్యాలయపు పనివేళలలో 30 రోజుల వరకు అనగా 10-07-2025 నుండి 08-08-2025 వరకు పరిశీలనార్ధము ఉంచడమైనది. డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ను రుడా వెబ్ సైట్ లో కూడా చూడవచ్చును (వెబ్ సైట్ వివరములు **http://ruda.ap.gov.in**)

3. మాస్టర్ ప్లాను ప్రతిపాదనల యందు ఆసక్తి గలవారు ఎవరైననూ, **తమ అభ్యంతరాలను మరియు సూచనలను** శ్రీయుత ఉపాధ్యక్షులు, రాజమహేంద్రవరం పట్టణాభివృద్ధి సంస్థ (రుడా), రాజమహేంద్రవరం వారికి లేదా శ్రీయుత కమీషనర్ నిడదవోలు మున్సిపాలిటీ వారికి వ్రాతపూర్వకంగా గాని, ఈ-మెయిల్ (vcruda2021@gmail.com (or) nidvol_05027@yahoo.co.in) ద్వారా గాని 30 రోజులలోగా (అనగా తేది.08-08-2025 లోపు) పంపవచ్చును.

## షెడ్యూలు :

**ప్రతిపాదిత జి.ఐ.ఎస్. ఆధారిత మాస్టర్ ప్లాను, నిడదవోలు మున్సిపాలిటీ.**

I). ప్రస్తుత భూవినియోగ మ్యాపు (Map – 1).

II). ప్రతిపాదిత భూవినియోగ మ్యాపు (Map – 2).

**ప్లానింగ్ ఏరియా సరిహద్దులు :**

| | | |
|---|---|---|
| తూర్పు | : | దారవరం రెవెన్యూ విలేజ్ (కొంత భాగం), గోపవరం రెవెన్యూ విలేజ్ (కొంత భాగం), అట్లపాడు రెవెన్యూ విలేజ్ (కొంత భాగం) |
| పడమర | : | సూరాపురం రెవెన్యూ విలేజ్ (కొంత భాగం), తాడిమల్ల రెవెన్యూ విలేజ్ (కొంత భాగం), రావిమెట్ల రెవెన్యూ విలేజ్ (కొంత భాగం) |
| ఉత్తరము | : | మార్కొండపాడు రెవెన్యూ విలేజ్ (కొంత భాగం), యస్.ముప్పవరం రెవెన్యూ విలేజ్ (కొంత భాగం), కలవలపల్లి రెవెన్యూ విలేజ్ (కొంత భాగం) |
| దక్షిణము | : | సెట్టిపేట రెవెన్యూ విలేజ్ (కొంత భాగం), సింగవరం రెవెన్యూ విలేజ్ (కొంత భాగం) |

తేది: 08.07.2025.

స్థలము : రాజమహేంద్రవరం

Sd/- ఎస్.చిన్నరాముడు, I.A.S.
ఉపాధ్యక్షులు
రాజమహేంద్రవరం పట్టణాభివృద్ధి సంస్థ (రుడా).